**ORV-1318** **Booklet No.**

# GENERAL KNOWLEDGE AND SECRETARIAL ABILITIES

**Paper Code 18130**

**Series A**

***Duration : 150 Minutes*** ***Max. Marks : 150***

## INSTRUCTIONS TO CANDIDATES

1. Please check the Test Booklet immediately on opening and ensure that it contains all the **150** multiple choice questions printed on it i.e **1-75** questions in Section-I (General Knowledge) and **76-150** questions in Section-II (Secretarial Abilities)
2. Separate Optical Mark Reader (OMR) Answer Sheet is supplied to you. The OMR Answer sheet contains Hall Ticket Number, Paper Code, Booklet Series, Venue Code, Signature of the Candidate and Invigilator etc.,
3. If there is any defect in the Question Paper Booklet or OMR answer sheet, please ask the invigilator for replacement.
4. Since the answer sheets are to be scanned (valued) with Optical Mark Scanner system, the candidates have to **USE BALL POINT PEN (BLUE/BLACK) ONLY** for filling the relevant blocks in the OMR Sheet including bubbling the answers. Bubbling with Pencil / Ink Pen / Gel Pen is not permitted in the examination.
5. The Test Booklet is printed in four (4) Series, viz. A or B or C or D. The Series A or B or C or D is printed on the right-hand corner of the cover page of the Test Booklet. Mark your Test Booklet Series on side 1 of the OMR Answer Sheet by darkening the appropriate circles with **Blue/Black Ball Point Pen.**

   *Example to fill up the Booklet Series :*

   *If your Test Booklet Series is B, please fill as shown below :*

   Test Booklet Series

   Ⓐ
   ●
   Ⓒ
   Ⓓ

   *If you have not marked the Test Booklet Series at side 1 of the OMR Answer Sheet or marked in a way that it leads to discrepancy in determining the exact Test Booklet Series, then, in all such cases, your Answer Sheet will be invalidated without any further notice.*

## అభ్యర్థులకు సూచనలు

1. ప్రశ్నా పత్రాన్ని తెరచిన వెంటనే అందులోని **150** ప్రశ్నలు వాటికిచ్చిన ఆప్షన్లు అన్నీ సరిగ్గా ముద్రింపబడ్డాయో లేదో జాగ్రత్తగా పరిశీలించండి. అనగా సెక్షన్-I (జనరల్ నాలెడ్జ్) లో **1-75** ప్రశ్నలు మరియు సెక్షన్-II (సెక్రెటేరియల్ ఎబిలిటీస్) లో **76-150** ప్రశ్నలు సరిగ్గా ముద్రింపబడినాయో లేదో జాగ్రత్తగా పరిశీలించండి.
2. సమాధానాలను గుర్తించడానికి ప్రత్యేకంగా OMR సమాధాన పత్రాన్ని ఇవ్వడం జరుగుతుంది. అందులో హాల్ టికెట్ నంబరు, పేపర్ కోడ్, బుక్‌లెట్ సిరీస్, వెన్యూ కోడ్, అభ్యర్థి సంతకం, ఇన్విజిలేటర్ సంతకాలకు సంబంధించిన వివరాలు నింపడానికి గడులు కేటాయింపబడి ఉంటాయి.
3. ప్రశ్నా పత్రంలో కానీ, **OMR సమాధాన** పత్రం లో కానీ ఏవైనా లోపాలుంటే వాటిని మార్చవలసిందిగా ఇన్విజిలేటర్‌ను కోరవచ్చు.
4. సమాధాన పత్రాలను ఆప్టికల్ మార్క్ స్కానర్ పరీక్షా పద్ధతిలో మూల్యాంకనం చేస్తారు. కాబట్టి దానిపైన ఉన్న వృత్తాలను (జవాబులను) నింపటానికి **బ్లూ/బ్లాక్ బాల్‌పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి.** పెన్సిల్ లేదా ఇంకు పెన్ను లేదా జెల్ పెన్నులతో బబ్లింగ్ చేయటం పరీక్షలో అనుమతించబడదు.
5. ప్రశ్నా పత్రం నాలుగు (4) సీరీస్‌లు అనగా A లేదా B లేదా C లేదా D సీరీస్‌లలో ముద్రింపబడి ఉంటుంది. ఇది ప్రశ్నాపత్రం కవర్ పేజీ పైభాగాన కుడి వైపున ముద్రింపబడి ఉంటుంది. ఈ సీరీస్‌ను మీ సమాధాన పత్రం యొక్క సైడ్1-లో దానికి కేటాయింపబడిన స్థలంలో **బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో** జాగ్రత్తగా నింపాలి.

   బుక్‌లెట్ సీరీస్ నింపడానికి ఉదా :

   ఒకవేళ మీ బుక్ లెట్ సిరీస్ 'B' అయితే దాన్ని కింది విధంగా నింపాలి.

   Ⓐ
   ●
   Ⓒ
   Ⓓ

   OMR సమాధాన పత్రం యొక్క సైడ్ 1-లో మీ బుక్‌లెట్ సిరీస్‌ను నింపకపోయిన లేదా దానిని సరిగ్గా గుర్తించేలా నింపకపోయినా ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే మీ సమాధాన పత్రం మూల్యాంకనం నిలిపివేయబడును.

(Continued on page no.-2)

## SECTION – I
## GENERAL KNOWLEDGE

1. Examine the following statements :
   A. T.B. Radhakrishnan was sworn in as the Chief Justice of High Court of Judicature at Hyderabad on 7th July, 2018.
   B. He was the Chief Justice of Rajasthan High Court from January 31, 2017.
   C. He hails from Kerala state.
   D. He secured his LL.B. degree from Government Law College, Thiruvananthapuram.

   కింది వివరణలను పరిశీలించండి.
   A. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల హైదరాబాద్ జ్యుడికేచర్ గల హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా టి.బి. రాధాక్రిష్ణన్ జులై, 7, 2018 నాడు ప్రమాణ స్వీకారం చేశాడు.
   B. అతడు జనవరి 31, 2017 నుండి రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశాడు.
   C. అతడు కేరళ రాష్ట్ర నివాసి.
   D. ప్రభుత్వ లా కాలేజీ, తిరువనంతపురం నుండి తన ఎల్ఎల్.బి. డిగ్రీ పట్టాను పొందాడు.

   Choose the correct answer :
   సరియైన జవాబును ఎంపిక చేయండి :
   (1) A, B & C only (2) A & C only
   (3) B & D only (4) A, C & D only

2. According to the 'Public Affairs Index' (PAI) 2018 released by the think tank Public Affairs Centre (PAC) on July 22, 2018, which states stood in the first three positions ?
   (1) Andhra Pradesh, Kerala & Telangana
   (2) Gujarat, Tamil Nadu & Andhra Pradesh
   (3) Kerala, Tamil Nadu & Telangana
   (4) Kerala, Gujarat & Karnataka

   మేధో సంపత్తి గల 'పబ్లిక్ ఎఫైర్స్' జులై 22, 2018 న విడుదల చేసిన 'పబ్లిక్ ఎఫైర్స్ ఇండెక్స్ (2018 సూచీ)' ప్రకారం ఏ రాష్ట్రాలు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి ?
   (1) ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ.
   (2) గుజరాత్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్.
   (3) కేరళ, తమిళనాడు, తెలంగాణ.
   (4) కేరళ, గుజరాత్, కర్నాటక.

3. Which one of the following elements was detected recently by the NASA/ESA Hubble telescope on the exoplanet WASP-1076 which orbits a star that is about 200 light years away ?
   (1) Helium (2) Hydrogen
   (3) Platinum (4) Oxygen

   200 కాంతి సంవత్సరాల దూరంలో ఒక నక్షత్ర కక్ష్యలో ఉన్న ఎక్సోప్లానెట్ డబ్ల్యు.ఎ.ఎస్.పి-1076 పై నాసా/ఎసా హబ్బుల్ టెలిస్కోప్ ద్వారా కింది మూలకాలలో ఏది కనుగొనబడింది ?
   (1) హీలియం (2) ఉదజని (హైడ్రోజన్)
   (3) ప్లాటినం (4) ఆమ్లజని (ఆక్సిజన్)

4. Disaster mitigation embraces measures taken to reduce the :
   A. Effect of the hazard
   B. Vulnerable conditions
   C. Scale of a future disaster

   విపత్తు ఉపశమన తగ్గింపు చర్యలు కింది వాటిలో వేటిని తగ్గించటానికి తీసుకుంటారు ?
   A. ప్రమాద ప్రభావం
   B. హాని కలిగించే (వల్నరెబుల్) లేదా దుర్బల పరిస్థితులు
   C. భవిష్యత్ విపత్తు స్థాయి

   Choose the correct answer :
   సరియైన జవాబును ఎంపిక చేయండి :
   (1) A & B only (2) A, B & C
   (3) A & C only (4) B & C only

5. Which one of the following countries withdrew from 'nuclear deal' with Iran ?
   (1) Russia
   (2) South Africa
   (3) The United Kingdom
   (4) The United States of America

   ఇరాన్‌తో గల 'న్యూక్లియర్ ఒప్పందం' నుండి కింది వాటిలో ఏ దేశం ఉపసంహరించుకుంది ?
   (1) రష్యా
   (2) దక్షిణ ఆఫ్రికా
   (3) యునైటెడ్ కింగ్‌డమ్
   (4) అమెరికా సంయుక్త రాష్ట్రాలు

6. Which of the following are related to Agni-V missile ?
A. Intercontinental ballistic missile (ICBM)
B. Solid fuelled ballistic missile
C. Four stage missile
D. Air to surface launchable missile.
కిందివాటిలో అగ్ని-5 క్షిపణికి సంబంధించినవి ఏవి ?
A. ఖండాంతర్గత బాలిస్టిక్ క్షిపణి (ఐసిబిఎం).
B. ఘన ఇంధనాన్ని వినియోగించుకునే బాలిస్టిక్ క్షిపణి.
C. నాలుగంచెల క్షిపణి.
D. గగనతలం నుండి భూతలానికి ప్రయోగించగల క్షిపణి.
Choose the correct answer :
సరియైన జవాబును ఎంపిక చేయండి :
(1) A, B & C only (2) A & B only
(3) B & D only (4) A & D only

7. What is the name of the new drug developed by scientists as an alternative to antibiotics ?
(1) Orbactiv (2) Dalvance
(3) Sixertro (4) Stephefekt
యాంటీబయోటిక్స్‌కు ప్రత్యామ్నాయంగా శాస్త్రవేత్తలు అభివృద్ధిపరిచిన నూతన ఔషధం పేరేమిటి ?
(1) ఆర్‌బాక్టివ్ (2) దాల్వేన్స్
(3) సిక్సెర్ట్రో (4) స్టెఫ్‌ఎఫెక్ట్

8. Match the following :

| | Contamination | | Disease |
|---|---|---|---|
| A. | Fluorine | 1. | Blue baby disease |
| B. | Nitrogenous oxides | 2. | Bone marrow disease |
| C. | Phosphorous oxides | 3. | Fluorosis |

కింది వాటిని జతపరచండి :

| | కలుషితం | | వ్యాధి |
|---|---|---|---|
| A. | ఫ్లోరిన్ | 1. | బ్లూ బేబి వ్యాధి |
| B. | నైట్రోజనస్ ఆక్సైడ్స్ | 2. | ఎముకల మజ్జా/ ములుగు వ్యాధి |
| C. | ఫాస్పరస్ ఆక్సైడ్స్ | 3. | ఫ్లోరోసిస్ |

Choose the correct pairs/answer :
సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :
(1) A-3, B-2, C-1 (2) A-3, B-1, C-2
(3) A-2, B-3, C-1 (4) A-1, B-2, C-3

9. Which of the following factors are responsible for the present crisis in the jute industry in India ?
A. The decline in overseas market
B. Inadequate supply of raw jute
C. Stiff competition from synthetic packing materials
భారతదేశంలో జనపనార పరిశ్రమలో ప్రస్తుత సంక్షోభానికి కారణాలు కింది వాటిలో ఏవి ?
A. విదేశీ మార్కెట్‌లో క్షీణత
B. సరిపోని ముడి జనపనార సప్లయ్
C. సింథటిక్ ప్యాకింగ్ పదార్థాల నుండి గట్టి పోటీ
Choose the correct answer :
సరియైన జవాబును ఎంపిక చేయండి :
(1) A & B only (2) B & C only
(3) A & C only (4) A, B & C

10. Which of the following factors are responsible for India's failure to fully exploit the inland fisheries during the last five decades ?
A. Silting and pollution of the inland water bodies
B. Deforestation in the catchment areas of the rivers
C. Lack of marketing facilities
గత ఐదు దశాబ్దాల్లో దేశీయ చేపల పెంపకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవడంలో భారత వైఫల్యానికి కింది వాటిలో ఏవి కారణాలు ?
A. దేశీయ నీటి వనరుల కాలుష్యం మరియు ఒండ్రు మట్టితో పూడిపోవటం.
B. నదుల పరీవాహక ప్రాంతాల్లో అటవీ నిర్మూలన.
C. మార్కెటింగ్ సదుపాయాల కొరత.
Choose the correct answer :
సరియైన జవాబును ఎంపిక చేయండి :
(1) A, B & C (2) A & B only
(3) A & C only (4) B & C only

11. The three primary soil macronutrients are :
(1) Carbon, oxygen and water
(2) Copper, cadmium and carbon
(3) Potassium, phosphorus and nitrogen
(4) Boron, zinc and manganese
నేలలో ఉండే మూడు ప్రాథమిక స్థూల పోషకాలు (మ్యాక్రోన్యూట్రియెంట్స్) ఏవి ?
(1) కార్బన్, ఆక్సిజన్ మరియు నీరు
(2) కాపర్, క్యాడ్మియమ్ మరియు కార్బన్
(3) పొటాషియం, ఫాస్పరస్ మరియు నైట్రోజన్
(4) బోరాన్, జింక్ మరియు మాంగనీస్

12. Which one of the following statements describes cartography most accurately ?
(1) It is the science of map making and map designing.
(2) It is the science of symbolic representation.
(3) It deals with construction of projections.
(4) It is the science of data collection.
కింది వాటిలో మానచిత్రలేఖనా శాస్త్రానికి సరియైన వివరణ ఏది ?
(1) పటం నిర్మాణం మరియు పటం తయారు చేయటానికి సంబంధించిన శాస్త్రం.
(2) ఇది సంకేత ప్రాతినిధ్య శాస్త్రం.
(3) ఇది ప్రక్షేపణంల నిర్మితిని తెలియజేసేది.
(4) ఇది దత్తాంశ సేకరణలకు సంబంధించిన శాస్త్రం.

13. Which erstwhile district of Telangana has seen maximum growth rate of towns ?
(1) Mahabubnagar (2) Nizamabad
(3) Medak (4) Ranga Reddy
తెలంగాణలో పట్టణాల పెరుగుదల రేటు ఏ విభజన పూర్వపు జిల్లాలో గరిష్ఠంగా ఉండింది ?
(1) మహబూబ్‌నగర్ (2) నిజామాబాద్
(3) మెదక్ (4) రంగారెడ్డి

14. Administrative regions are generally accepted as planning regions because :
A. It is a formal region.
B. It provides for original hierarchy.
C. Plan formulation and implementations need administrative machinery.
పరిపాలనా మండలాలను సామాన్యంగా ప్రణాళికా మండలాలుగా ఎందుకు పరిగణిస్తారు ?
A. ఇది ఒక అధికారిక మండలం.
B. ఇది మొదటగా వారసత్వాన్ని కల్పిస్తుంది.
C. ప్రణాళికా రచనకు మరియు అమలుకు పరిపాలనా యంత్రాంగం అవసరం.
Choose the correct answer :
సరియైన జవాబును ఎంపిక చేయండి :
(1) A, B & C (2) A & B only
(3) A & C only (4) B & C only

15. Match the following :

| List - I | List - II |
|---|---|
| A. V.K.R.V. Rao | 1. Poverty estimation |
| B. Sukhamoy Chakravarthy | 2. National Income estimation |
| C. Raja Chellaiah | 3. Fiscal policy |
| D. Dandekar and Rath | 4. Development planning |

కింది వాటిని జతపరచండి :

| లిస్ట్ - I | లిస్ట్ - II |
|---|---|
| A. వి.కె.ఆర్.వి. రావు | 1. పేదరికపు అంచనాలు |
| B. సుఖ్‌మాయ్ చక్రవర్తి | 2. జాతీయాదాయ అంచనాలు |
| C. రాజా చెల్లయ్య | 3. కోశ విధానం |
| D. దండేకర్, రథ్ | 4. అభివృద్ధి ప్రణాళికా రచన |

Choose the correct pairs/answers :
సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :
(1) A-2, B-1, C-4, D-3 (2) A-4, B-1, C-3, D-2
(3) A-3, B-4, C-2, D-1 (4) A-2, B-4, C-3, D-1

16. Examine the following statements :
A. If a person works for four or more than four hours, he/she is considered as employed for the whole day.
B. A person having worked for less than one hour for one day of a week is termed as employed for a week.
C. The current daily status considers the activity of a person for each day of the preceding seven days.
D. If a person works between one hour and four hours during the day, he/she is considered as partially employed.
కింది వివరణలను పరిశీలించండి :
A. ఒక వ్యక్తి ఒక రోజులో నాలుగు గంటలు లేదా అంతకు మించి పనిచేస్తే అతనిని/ ఆమెను పూర్తి రోజు ఉద్యోగిగా పరిగణిస్తారు.
B. ఒక వ్యక్తి ఒక వారంలో ఏదో ఒక రోజు ఒక గంట కంటే తక్కువ పనిచేస్తే అతనిని/ ఆమెను ఆ వారం కొరకు ఉద్యోగిగా పరిగణిస్తారు.
C. అంతకు ముందు ఏడు రోజుల యొక్క ప్రతి రోజు ఒక వ్యక్తి పనిచేసే దాన్ని వర్తమాన రోజువారీ స్థితిగా పరిగణిస్తుంది.
D. ఒక వ్యక్తి ఒక రోజు ఒక గంట నుంచి నాలుగు గంటల వరకు పనిచేస్తే అతనిని/ ఆమెను పాక్షిక ఉద్యోగి అంటారు.
Choose the correct answer :
సరియైన జవాబును ఎంపిక చేయండి :
(1) A, B & C only (2) A, B & D only
(3) A, C & D only (4) B, C & D only

17. As per 2011 Census and Socio Economic Outlook-2018 of Telangana government, the following districts of Telangana had more than 53 percent of total population as working population. Arrange these districts in descending order on the basis of their percentage of working population :
A. Jagtial
B. Jayashankar Bhupalpally
C. Jogulamba Gadwal
D. Nirmal
E. Rajanna Sircilla
2011 జనాభా గణాంకాలు మరియు తెలంగాణ ప్రభుత్వ 'సోషియో ఎకనమిక్ ఔట్‌లుక్-2018' ప్రకారం తెలంగాణలోని కింది జిల్లాలలో 53 శాతం కంటే ఎక్కువ జనాభా శ్రామికులుగా ఉన్నారు. శ్రామిక జనాభా శాతం ఆధారంగా ఈ జిల్లాలను అవరోహణా క్రమంలో అమర్చండి :
A. జగిత్యాల
B. జయశంకర్ భూపాలపల్లి
C. జోగులాంబ గద్వాల్
D. నిర్మల్
E. రాజన్న సిరిసిల్ల
Choose the correct order/answer :
సరియైన క్రమంను/జవాబును ఎంపిక చేయండి :
(1) A, E, B, C & D (2) D, C, E, A & B
(3) C, E, A, B & D (4) D, C, B, E & A

18. In comparison to the 13th Finance Commission, the 14th Finance Commission incorporated which of the following new variables for tax devolution ?
A. Fiscal discipline of states
B. Forest cover
C. Human Development Index of the state
D. 2011 population
13వ విత్త (ఫైనాన్స్) సంఘంతో పోలిస్తే, 14వ విత్త సంఘం పన్నుల పంపిణీ కోసం కింది వాటిలో ఏ కొత్త చలాంకాలను పరిగణనలోకి తీసుకుంది ?
A. రాష్ట్రాల ఆర్థిక క్రమశిక్షణ
B. అటవీ విస్తీర్ణం
C. రాష్ట్ర మానవ అభివృద్ధి సూచిక
D. 2011 జనాభా
Choose the correct answer :
సరియైన జవాబును ఎంపిక చేయండి :
(1) A & B only (2) A, B & D only
(3) B & D only (4) C & D only

19. Elements of the basic structure of the Indian Constitution as enunciated by the Supreme Court include :
A. Free and fair elections
B. Secularism
C. Federalism
D. Supremacy of the fundamental rights over directive principles of state policy
సుప్రీం కోర్టు ప్రకటించినట్లుగా భారత రాజ్యాంగపు ప్రాథమిక నిర్మాణంలో కింది వాటిలో ఏవి భాగమై ఉంటాయి ?
A. ఉచిత మరియు నిజాయితీపరంగా జరిగే ఎన్నికలు.
B. సెక్యులరిజమ్ (లౌకికవాదం)
C. ఫెడరలిజం (సమాఖ్యవాదం)
D. నిర్దేశిక సూత్రాలపై ప్రాథమిక హక్కుల ఆధిపత్యం
Choose the correct answer :
సరియైన జవాబును ఎంపిక చేయండి :
(1) A, B & D only (2) B, C & D only
(3) A, C & D only (4) A, B & C only

20. Examine the following pairs pertaining to Telangana demography as per 2011 Census and Socio Economic Outlook-2018 of Government of Telangana :
A. Literacy rate in 2011 in Telangana – 66.54%
B. Decadal growth rate during 2001-2011 in Telangana – 15.57%
C. Urban population to total population in 2011 in Telangana - 40.88%
D. Sex ratio of population in 2011 in Telangana – 988
E. Density of population in 2011 in Telangana – 342.
2011 జనాభా గణాంకాలు మరియు తెలంగాణ ప్రభుత్వ 'సోషియో ఎకనమిక్ ఔట్‌లుక్-2018' ప్రకారం, తెలంగాణ జనాభా సంబంధిత కింది జతలను పరిశీలించండి :
A. 2011లో తెలంగాణలో అక్షరాస్యతా రేటు – 66.54 శాతం.
B. తెలంగాణలో 2001-2011 దశాబ్దకాలపు జనాభా వృద్ధి రేటు – 15.57 శాతం.
C. 2011లో తెలంగాణలో మొత్తం జనాభాలో పట్టణ జనాభా – 40.88 శాతం.
D. 2011లో తెలంగాణలో లింగ నిష్పత్తి – 988.
E. 2011లో తెలంగాణలో జనాభా సాంద్రత - 342
Choose the incorrect pairs :
సరియైనవి కాని జతలను ఎంపిక చేయండి :
(1) A, C & D only (2) B, C & E only
(3) A, B & E only (4) B, C & D only

21. The National Advisory Council (NAC) played an important role in bringing in legislations like

A. The Mahatma Gandhi National Rural Employment Guarantee Act
B. The Right to Information Act
C. The National Judicial Appointments Commission (NJAC) Bill
D. The Citizenship (Amendment) Bill 2016

కింద ఇవ్వబడిన వాటిలో ఏ చట్టాలను తీసుకురావడంలో జాతీయ సలహా మండలి (ఎన్ఏసి) ముఖ్యమైన పాత్రను పోషించింది ?

A. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం.
B. సమాచార హక్కు చట్టం.
C. జాతీయ న్యాయ నియామకాల కమిషన్ (ఎన్‌జెఎసి) బిల్లు.
D. పౌరసత్వం (సవరణ) బిల్లు, 2016.

Choose the correct answer :
సరియైన జవాబును ఎంపిక చేయండి :

(1) A & B only (2) A & C only
(3) A & D only (4) B & C only

22. Match the following :

| List – I | List - II |
|---|---|
| A. Kesavananda Bharati | 1. Free and fair elections |
| B. Indira Nehru Gandhi Vs Raj Narain | 2. Right to property |
| C. L.Chandrakumar Vs UOI | 3. Emergency powers |
| D. S.R. Bommai | 4. Tribunals |

కింది వాటిని జతపరచండి :

| లిస్ట్ – I | లిస్ట్ – II |
|---|---|
| A. కేశవానంద భారతి | 1. ఉచిత మరియు న్యాయమైన ఎన్నికలు |
| B. ఇందిరా నెహ్రూ గాంధీ వర్సెస్ రాజ్ నారాయణ్ | 2. ఆస్తి హక్కు |
| C. ఎల్. చంద్రకుమార్ వర్సెస్ యుఓఐ | 3. అత్యవసర అధికారాలు |
| D. ఎస్.ఆర్. బొమ్మయి | 4. ట్రిబ్యునల్స్ |

Choose the correct pairs/answer :
సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :

(1) A-1, B-3, C-4, D-2 (2) A-2, B-1, C-4, D-3
(3) A-3, B-2, C-1, D-4 (4) A-2, B-3, C-4, D-1

23. Match the following :

| List - I | List - II |
|---|---|
| A. Right to Equality | 1. Indra Sawhaney Vs UOI |
| B. NJAC case | 2. Justice K.S. Puttaswamy Vs UOI |
| C. Reservations | 3. Menaka Gandhi Vs UOI |
| D. Right to Privacy | 4. Supreme Court Advocates-on-Record Association Vs UOI |

కింది వాటిని జతపరచండి :

| లిస్ట్ - I | లిస్ట్ – II |
|---|---|
| A. సమానత్వపు హక్కు | 1. ఇంద్రా సహానే వర్సెస్ యుఓఐ |
| B. జాతీయ న్యాయ నియామకాల కమిషన్ కేసు | 2. జస్టిస్ కె.ఎస్. పుట్టస్వామి వర్సెస్ యుఓఐ |
| C. రిజర్వేషన్లు | 3. మేనకా గాంధీ వర్సెస్ యుఓఐ |
| D. ప్రైవసీ హక్కు | 4. సుప్రీం కోర్టు అడ్వకేట్స్-ఆన్-రికార్డ్ అసోసియేషన్ వర్సెస్ యుఓఐ |

Choose the correct pairs/answer :
సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :

(1) A-1, B-2, C-3, D-4
(2) A-2, B-3, C-4, D-1
(3) A-4, B-3, C-2, D-1
(4) A-3, B-4, C-1, D-2

24. Examine the following statements :

A. A member of Parliament shall be disqualified for being a member of the House if he has voluntarily given up his membership of such political party.

B. A member of Parliament shall be disqualified for being a member of the House if he speaks against the leader of the party he belongs to.

C. A member of Parliament shall be disqualified for being a member of the House if he supports a no confidence motion against his own government.

D. A member of Parliament shall be disqualified for being a member of the House if he votes or abstains from voting in such House contrary to any direction issued by the political party that he belongs to.

కింది వివరణలను పరిశీలించండి :

A. ఒక పార్లమెంట్ సభ్యుడు తన రాజకీయ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకుంటే ఆ సభలో సభ్యుడిగా ఉండటానికి అనర్హుడు అవుతాడు.

B. ఒక పార్లమెంట్ సభ్యుడు తన రాజకీయ పార్టీ అధినేతకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ సభలో సభ్యుడిగా ఉండటానికి అనర్హుడు అవుతాడు.

C. ఒక పార్లమెంట్ సభ్యుడు అధికారంలో ఉన్న తన పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానానికి మద్దతునిస్తే తన పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడు అవుతాడు.

D. తాను సభ్యుడిగా ఉన్న రాజకీయ పార్టీ జారీ చేసిన ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటు వేస్తే లేదా ఓటింగ్‌కు దూరంగా ఉంటే తన పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడు అవుతాడు.

Choose the correct answer :

సరియైన జవాబును ఎంపిక చేయండి :

(1) A & B only (2) A & D only
(3) B & C only (4) C & D only

25. Examine the following statements :

A. A person chosen to be a chief minister of a state does not have to be a member of the legislative assembly.

B. The disqualification attached to a member of legislative assembly do not apply to a chief minister.

C. A person chosen to be a chief minister cannot be sworn in if he/she has incurred a disqualification prescribed for a member of the assembly.

కింది వివరణలను పరిశీలించండి.

A. ఒక రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎంపిక చేయబడిన వ్యక్తి శాసనసభ సభ్యుడిగా ఉండవలసిన అవసరం లేదు.

B. శాసనసభ సభ్యుడిగా అనర్హత వేటుపడినప్పటికీ, ముఖ్యమంత్రి కావటానికి అది అభ్యంతరం కాదు.

C. అసెంబ్లీలో సభ్యుడిగా ఉండటానికి అనర్హత వేటుపడితే ముఖ్యమంత్రిగా ఎంపికైన ఆ వ్యక్తి ప్రమాణ స్వీకారం చేయలేడు.

Choose the correct answer :

సరియైన జవాబును ఎంపిక చేయండి :

(1) A, B & C (2) A & B only
(3) B & C only (4) A & C only

26. Which of the following are NOT constitutional bodies ?

A. National Commission for Women
B. National Commission for Minorities
C. National Commission for Human Rights
D. National Commission for Scheduled Castes

కింది వాటిలో రాజ్యాంగబద్ధమైన సంస్థలు కానివి ఏవి ?

A. మహిళా జాతీయ కమిషన్
B. మైనారిటీ జాతీయ కమిషన్
C. మానవ హక్కుల జాతీయ కమిషన్
D. షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్

Choose the correct answer :

సరియైన జవాబును ఎంపిక చేయండి :

(1) A, C & D only (2) A, B & D only
(3) A, B & C only (4) B & C only

27. Who are the permanent invitees to the meetings of the Mandal Praja Parishads ?

A. The Collector of the district

B. The sarpanches of the villages in the mandal

C. The chairperson of the Zilla Praja Parishad

మండల ప్రజాపరిషత్తు సమావేశాలకు శాస్వత అహ్వానితులు ఎవరు ?

A. జిల్లా కలెక్టర్

B. మండల పరిధిలోని గ్రామసర్పంచులు

C. జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు/రాలు

Choose the correct answer :

సరియైన జవాబును ఎంపిక చేయండి :

(1) A, B & C (2) A & B only

(3) A & C only (4) B & C only

28. Examine the following statements :

A. According to Panchayat Act, 2018 of Telangana state, 4389 new panchayats will be created.

B. Andhra Pradesh 1994 Act of Panchayats will apply to the state of Telangana.

C. According to Telangana Panchayat Act, 2018, tandas will become gram panchayats and would be reserved for scheduled tribes (STs) only.

D. According to Telangana Panchayat Act, 2018, nagarapalikas will continue.

కింది వివరణలను పరిశీలించండి :

A. తెలంగాణ రాష్ట్ర పంచాయితీ చట్టం 2018 ప్రకారం, 4,389 కొత్త పంచాయితీలు ఏర్పాటు చేయబడతాయి.

B. ఆంధ్రప్రదేశ్ 1994 పంచాయితీ చట్టం తెలంగాణ రాష్ట్రానికి వర్తిస్తుంది.

C. తెలంగాణ పంచాయితీ చట్టం 2018 ప్రకారం తండాలు గ్రామ పంచాయితీలుగా మారుతాయి మరియు వాటిని షెడ్యూల్డ్ తెగల వారికి మాత్రమే రిజర్వ్ చేస్తారు.

D. తెలంగాణ పంచాయితీ చట్టం, 2018 ప్రకారం నగర పాలికలు కొనసాగుతాయి.

Choose the correct answer :

సరియైన జవాబును ఎంపిక చేయండి :

(1) A & B only (2) A & C only

(3) B & D only (4) B & C only

29. Examine the following statements about National Social Assistance Programme (NSAP) :

A. It is a centrally sponsored scheme of the Government of India.

B. It was launched in 2012.

C. It provides financial assistance to the aged, widows and persons with disabilities who live below the poverty line in the form of social pensions.

D. It is administered by the Ministry of Rural Development, Government of India.

'జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం' (ఎన్ఎస్ఏపి) గురించిన కింది వివరణలను పరిశీలించండి :

A. ఇది భారత ప్రభుత్వం యొక్క కేంద్రీకృత ప్రాయోజిత పథకం.

B. ఈ పథకాన్ని 2012లో ప్రారంభించారు.

C. దారిద్ర్య రేఖకు దిగువన (బిపిఎల్) జీవిస్తున్న వృద్ధులకు, వితంతువులకు మరియు వికలాంగులకు సామాజిక పెన్షన్ రూపంలో ఆర్థిక సహాయం అందిస్తుంది.

D. భారత ప్రభుత్వం యొక్క గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖచే ఈ పథకం నిర్వహించబడుతుంది.

Choose the correct answer :

సరియైన జవాబును ఎంపిక చేయండి :

(1) A, B & C only (2) B, C & D only

(3) A, C & D only (4) B & D only

30. Match the following :

| Act | Year |
|---|---|
| A. 73rd Constitutional Amendment | 1. 2018 |
| B. PESA Act | 2. 1996 |
| C. Telangana Panchayati Raj Act | 3. 1994 |
| D. Andhra Pradesh Panchayati Raj Act | 4. 1992 |
| | 5. 2016 |

కింది వాటిని జతపరచండి :

| చట్టం | సంవత్సరం |
|---|---|
| A. 73వ రాజ్యాంగ సవరణ | 1. 2018 |
| B. పిఇఎస్ఎ (PESA) చట్టం | 2. 1996 |
| C. తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం | 3. 1994 |
| D. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం | 4. 1992 |
| | 5. 2016 |

Choose the correct pairs/answer :

సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :

(1) A-1, B-4, C-5, D-3 (2) A-4, B-2, C-1, D-3

(3) A-2, B-3, C-1, D-5 (4) A-3, B-2, C-5, D-1

31. Match the following :

| Committee | Purpose |
|---|---|
| A. Sadiq Ali Committee – 1962 | 1. Revitalising the panchayat raj institutions |
| B. Naik Committee – 1963 | 2. High power committee of Rajasthan |
| C. Vyas Committee – 1971 | 3. Report on the working of panchayats |
| | 4. Functioning of panchayat raj institutions |

కింది వాటిని జతపరచండి :

| కమిటీ | ఉద్దేశం |
|---|---|
| A. సాదిక్ అలీ కమిటీ-1962 | 1. పంచాయితీ రాజ్ వ్యవస్థ పునర్నిర్మాణం |
| B. నాయక్ కమిటీ-1963 | 2. హై పవర్ కమిటీ, రాజస్థాన్ |
| C. వ్యాస్ కమిటీ-1971 | 3. పంచాయితీల యొక్క పనితీరుపై నివేదిక |
| | 4. పంచాయితీ రాజ్ వ్యవస్థల యొక్క విధుల నిర్వహణ |

Choose the correct pairs/answer :
సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :
(1) A-3, B-4, C-2 (2) A-3, B-1, C-4
(3) A-1, B-4, C-3 (4) A-4, B-2, C-3

32. Which of the following statements is/are true ?
A. Composition of the State Finance Commission will be provided by the state government.
B. Article 280 of the Indian Constitution deals with State Finance Commission.
Choose the correct answer :
(1) Both A and B are correct.
(2) Both A and B are incorrect.
(3) Only A is correct.
(4) Only B is correct.
కింది వాటిలో ఏది/వి సరియైనది/వి ?
A. రాష్ట్ర ఆర్థిక సంఘం యొక్క కూర్పును సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది.
B. రాజ్యాంగ అధికరణ 280 రాష్ట్ర ఆర్థిక సంఘంను గూర్చి తెలియజేస్తుంది.
సరియైన జవాబును ఎంపిక చేయండి :
(1) A మరియు B రెండూ సరియైనవి.
(2) A మరియు B రెండూ సరియైనవి కావు.
(3) A మాత్రమే సరియైనది.
(4) B మాత్రమే సరియైనది.

33. Gram Swaraj Abhiyan was organised from 14th April to 5th May, 2018. Under which slogan, the campaign was undertaken ?
(1) Sabka sath, sabka gaon, sabka vikas
(2) Apna gaon, apna raaj, sabka vikas
(3) Empowerment of women, SCs and STs
(4) Ujjwala panchayat
గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 14, 2018 నుండి మే 5, 2018 వరకు నిర్వహించారు. కింది వాటిలో దేనిని ప్రచారం చేయుటకు ఈ కార్యక్రమం చేపట్టబడింది ?
(1) సబ్‌కా సాత్, సబ్‌కా గావ్, సబ్‌కా వికాస్
(2) అప్నా గావ్, అప్నా రాజ్, సబ్‌కా వికాస్
(3) మహిళల, షెడ్యూల్డ్ తరగతుల మరియు షెడ్యూల్డ్ తెగల సాధికారత
(4) ఉజ్వల పంచాయితీ

34. Match the following :

| List – I | List – II |
|---|---|
| A. Delhi | 1. Nana Saheb |
| B. Lucknow | 2. Lakshmi Bai |
| C. Kanpur | 3. Colin Campbell |
| D. Gwalior | 4. Bahadurshah II |

కింది వాటిని జతపరచండి :

| లిస్ట్ – I | లిస్ట్ – II |
|---|---|
| A. ఢిల్లీ | 1. నానాసాహెబ్ |
| B. లక్నో | 2. లక్ష్మీ బాయ్ |
| C. కాన్పూర్ | 3. కోలిన్ క్యాంప్‌బెల్ |
| D. గ్వాలియర్ | 4. రెండో బహదూర్‌షా |

Choose the correct pairs/answer :
సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :
(1) A-3, B-4, C-2, D-1 (2) A-2, B-1, C-3, D-4
(3) A-1, B-2, C-4, D-3 (4) A-4, B-3, C-1, D-2

35. Which of the following are functional items in the Eleventh Schedule of the Indian Constitution ?
A. Conventional energy
B. Public distribution system
C. Small-scale industry
D. Mining
E. Fisheries
భారత రాజ్యాంగం యొక్క పదకొండవ (11) షెడ్యూల్ ప్రకారం కింది వాటిలో ఏవి క్రియాత్మక అంశాలు ?
A. సాంప్రదాయక ఇంధనం
B. ప్రజా పంపిణీ వ్యవస్థ
C. చిన్నతరహా పరిశ్రమ
D. గనులు
E. మత్స్య పరిశ్రమ
Choose the correct answer :
సరియైన జవాబును ఎంపిక చేయండి :
(1) A, C & D only (2) B, C & E only
(3) A, B, D & E only (4) A, B, C, D & E

36. "The way that the natives were kept away from the jobs by the British government has no example that it has occurred in any other country"-
This was observed by :
(1) Lord Cornwallis
(2) Sir Thomas Munro
(3) Lord William Bentinck
(4) Lord Wellesley
'భారతదేశంలో స్థానికులను బ్రిటీష్ ప్రభుత్వం ఉద్యోగాల నుండి వెలివేసిన విధం, మరే దేశంలోను జరిగినట్లు ఉదాహరణ కూడా లభించదు' – ఈ వివరణను ఇచ్చింది ఎవరు ?
(1) కారన్‌వాలీస్ ప్రభువు
(2) సర్ థామస్ మన్రో
(3) విలియమ్ బెంటింగ్ ప్రభువు
(4) వెల్లస్లీ ప్రభువు

37. Identify the inscription, which is not correctly matched with its year of issuing :

| | Inscription | Year |
|---|---|---|
| (1) | Miyan-mishque epigraph | 1681 CE |
| (2) | Gazinagar epigraph | 1576-77 CE |
| (3) | Warangal epigraph | 1509 CE |
| (4) | Badhshahi Ashurkhana epigraph | 1592-96 CE |

కింది పేర్కొనబడిన శాసనాలలో ఒకటి అది జారీ చేయబడిన సంవత్సరంతో సరిపడడం లేదు. ఆ శాసనాన్ని గుర్తించండి.

| | శాసనం | సంవత్సరం |
|---|---|---|
| (1) | మియాన్-మిష్క శాసనం | క్రీ.శ. 1681 |
| (2) | ఘాజీనగర్ శాసనం | క్రీ.శ. 1576-77 |
| (3) | వరంగల్ శాసనం | క్రీ.శ. 1509 |
| (4) | బాద్‌షాహీ అశ్రుఖానా శాసనం | క్రీ.శ. 1592-96 |

38. 'Simhasana Dwatrimshika' a telugu work written by Koravi Goparaju was regarded as 'First Encyclopedia in Telugu'. Whose court poet was Koravi Goparaju ?
(1) Rana Mallu
(2) Raja Kirthivarma
(3) Rana Madhanayaka
(4) Abhinava Chandra
తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వంగా పేరుగాంచిన 'సింహాసన ద్వాత్రింశిక' ను రచించిన కొరవి గోపరాజు ఎవరి ఆస్థాన కవి ?
(1) రాణా మల్లు
(2) రాజా కీర్తివర్మ
(3) రాణా మాదానాయకుడు
(4) అభినవ చంద్ర

39. The revolutionary from Andhra who played a leading role in the activities of the Gadar Party was :
(1) Gadicherla Harisarvothama Rao
(2) Duggirala Gopalakrishnaiah
(3) Kanneganti Hanumanthu
(4) Darsi Chenchaiah
గదర్ పార్టీ కార్యక్రమాల్లో ప్రముఖ పాత్ర వహించిన ఆంధ్ర ప్రాంతానికి చెందిన విప్లవకారుడు ఎవరు ?
(1) గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు
(2) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
(3) కన్నెగంటి హనుమంతు
(4) దర్శి చెంచయ్య

40. According to French jeweller Tavernier, the world famous Kohinoor diamond was found in the mine of :
(1) Kollur (2) Kolar
(3) Ramallakota (4) Gandikota
ఫ్రెంచి నగల వ్యాపారి టావెర్నియర్ ప్రకారం, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కోహినూర్ వజ్రం ఏ గనిలో దొరికింది ?
(1) కొల్లూరు (2) కోలార్
(3) రామళ్ళకోట (4) గండికోట

41. The founder of Calcutta Indian Association was :
(1) Ananda Mohan Bose
(2) Surendranath Banerjee
(3) Bipin Chandrapal
(4) Veerendranatha Chattopadhyaya
కలకత్తా భారతీయ సంఘం స్థాపకుడు ఎవరు ?
(1) ఆనందమోహన్ బోస్
(2) సురేంద్రనాథ్ బెనర్జీ
(3) బిపిన్ చంద్ర పాల్
(4) వీరేంద్రనాథ చటోపాధ్యాయ

42. Which one of the following books was NOT correctly matched with its author ?

| | Book | Author |
|---|---|---|
| (1) | Sukasaptati | – Palavekirikadiripati |
| (2) | Tariq-e-Ferozshahi | – Zia-ud-din Barani |
| (3) | Nuh-siphir | – Ferishta |
| (4) | Hamsa Vimsathi | – Ayylaraju Narayanamatya |

కింది రచనల్లో, దాని రచయితతో సరిగ్గా జత కుదరనిది ఏది ?

| | రచన | రచయిత |
|---|---|---|
| (1) | శుక సప్తతి | - పాలవేకిరికదిరిపతి |
| (2) | తారీఖ్-ఇ-ఫిరోజ్ షాహి | - జియా ఉద్దీన్ బరనీ |
| (3) | నుహ్‌సిఫర్ | - ఫెరిష్టా |
| (4) | హంస వింసతి | - అయ్యలరాజు నారాయణామాత్యుడు |

43. Identify the work of Qutbshahi age which was NOT properly matched with its author.

| | Book | Author |
|---|---|---|
| (1) | Yayathi Charitram | – Ponnaganti Telaganarya |
| (2) | Vaijayanthi Vilasam | – Addanki Gangadhara |
| (3) | Kukutsa Vijayam | – Matla Anantha |
| (4) | Sugreeva Vijayam | – Kandukuri Rudra Kavi |

కుతుబ్‌షాహీల కాలానికి చెందిన కింద పేర్కొనబడిన రచనల్లో ఒకటి, దాని రచయిత పేరుతో సరిపోవడం లేదు. ఆ రచనను గుర్తించండి :

| | రచన | రచయిత |
|---|---|---|
| (1) | యయాతి చరిత్ర | - పొన్నగంటి తెలగనార్యుడు |
| (2) | వైజయంతీ విలాసం | - అద్దంకి గంగాధరుడు |
| (3) | కుకుత్స విజయం | - మట్ల అనంతుడు |
| (4) | సుగ్రీవ విజయం | - కందుకూరి రుద్ర కవి |

44. Arrange the following days during Telangana movement (1968-71) chronologically :

a. Telangana Korikala Dinamu
b. Telangana Hamali Dinamu
c. Telangana Pataaka Dinamu
d. Telangana Vanchana Dinamu

తెలంగాణ ఉద్యమ కాలం (1968-71) నాటి కింది దినంలను వరుస క్రమంలో అమర్చండి :

a. తెలంగాణ కోరికల దినం
b. తెలంగాణ హమాలీ దినం
c. తెలంగాణ పతాక దినం
d. తెలంగాణ వంచన దినం

Choose the correct order/answer :

సరియైన క్రమంను/జవాబును ఎంపిక చేయండి :

(1) a, b, c, d (2) b, d, a, c
(3) c, a, d, b (4) d, c, b, a

45. Match the following :

| List – I | List - II |
|---|---|
| A. Jalianwala Bagh | 1. Hastings |
| B. Ramadandu | 2. Wellesley |
| C. Subsidiary Alliance | 3. Gopalakrishnaiah |
| D. Suppression of Pindaries | 4. Michail 'O' Dyer |

కింది వాటిని జతపరచండి :

| లిస్ట్ – I | లిస్ట్ - II |
|---|---|
| A. జలియన్ వాలాబాగ్ | 1. హేస్టింగ్స్ |
| B. రామదండు | 2. వెల్లస్లీ |
| C. సైన్య సహకార ఒడంబడిక | 3. గోపాలకృష్ణయ్య |
| D. పిండారీల అణచివేత | 4. మైకేల్ ఒ డయ్యర్ |

Choose the correct pairs/answer :

సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :

(1) A-2, B-1, C-4, D-3 (2) A-4, B-3, C-2, D-1
(3) A-3, B-4, C-1, D-2 (4) A-1, B-2, C-3, D-4

46. Match the following :

| | Organisations | Persons |
|---|---|---|
| A. | Telangana Prantiya Samithi | 1. P.V. Giri |
| B. | Telangana Non-Gazetted Officers Union | 2. Kolishetti Ramadas |
| C. | Telangana Rakshanala Samithi | 3. T. Purushotham Rao |
| D. | Kothagudem Thermal Power Station Employees' Union | 4. K.R. Amose |

కింది వాటిని జతపరచండి :

| | సంస్థలు | వ్యక్తులు |
|---|---|---|
| A. | తెలంగాణ ప్రాంతీయ సమితి | 1. పి.వి. గిరి |
| B. | తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ | 2. కొలిశెట్టి రామదాసు |
| C. | తెలంగాణ రక్షణల సమితి | 3. టి. పురుషోత్తమ రావు |
| D. | కొత్త గూడెం థర్మల్ పవర్ స్టేషన్ ఎంప్లాయిస్ యూనియన్ | 4. కె.ఆర్.అమోస్ |

Choose the correct pairs/answer :

సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :

(1) A-2, B-4, C-3, D-1

(2) A-1, B-3, C-2, D-4

(3) A-2, B-1, C-4, D-3

(4) A-4, B-3, C-1, D-2

47. Which one of the following statements is NOT correct ?

(1) The then President, APJ Abdul Kalam addressed the joint houses of the Parliament and repeated the national common minimum programme formulation on Telangana issue.

(2) On February 5, 2010, the Government of India constituted the Srikrishna Committee to examine the issue of bifurcation of Andhra Pradesh.

(3) A group of ministers (GOM) was constituted on October 8th, 2013 to prepare legislation to give effect to the cabinet decision at 3rd October, 2013.

(4) On December 12, 2013, the then President, Pranab Mukherjee refered the Andhra Pradesh Reorganisation Bill to the Andhra Pradesh Legislature.

కింది వాటిలో ఏది సరియైన వివరణ కాదు ?

(1) అప్పటి రాష్ట్రపతి అయిన ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 'యూపిఎ ప్రభుత్వ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ల భాగంగా సరియైన సమయంలో తెలంగాణ ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం చేపడుతుందని అన్నాడు.

(2) ఫిబ్రవరి 5, 2010 నాడు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విభజన అంశాన్ని అధ్యయనం చేయటానికి శ్రీకృష్ణ కమిటీని నియమించింది.

(3) అక్టోబర్ 3, 2013న కేంద్ర మంత్రివర్గంచే ఆమోదించబడిన తెలంగాణ నోట్ అమలు దిశగా ముసాయిదా తీర్మానం ఏర్పాటుకై 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్' ను (జిఓఎం) అక్టోబర్ 8, 2013న ఏర్పాటు చేయటం జరిగింది.

(4) డిసెంబర్ 12, 2013న అప్పటి రాష్ట్రపతి, ప్రణబ్ ముఖర్జీ ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును పరిశీలనకై ఆంధ్రప్రదేశ్ శాసన సభకు పంపించాడు.

48. Match the following :

| Book | Writer |
|---|---|
| A. Gidi Telangana | 1. D. Satyanarayana |
| B. Telangana March | 2. K. Dileep |
| C. Jalasadana Samaramu | 3. Cartoonist Shekar |
| D. A Rebuttal to Vishalandhra Gobles Propaganda | 4. Pittala Ravinder |

కింది వాటిని జతపరచండి :

| పుస్తకం | రచయిత |
|---|---|
| A. 'గిది తెలంగాణ' | 1. డి. సత్యనారాయణ |
| B. 'తెలంగాణ మార్చ్' | 2. కె. దిలీప్ |
| C. 'జలసాధన సమరము' | 3. కార్టూనిస్ట్ శేఖర్ |
| D. 'ఎ రిబట్టల్ టు విశాలాంధ్ర గోబెల్స్ ప్రోపగాండ' | 4. పిట్టల రవీందర్ |

Choose the correct pairs/answer :

సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :

(1) A-3, B-2, C-1, D-4 (2) A-2, B-4, C-3, D-1
(3) A-3, B-4, C-1, D-2 (4) A-4, B-1, C-3, D-2

49. Arrange the following incidents on the basis of their occurance in a chronological order :

A. The death of Y.S. Rajashekar Reddy, Chief Minister of Andhra Pradesh, in helicopter crash.
B. Srikrishna Committee submitted its report to the government.
C. K. Chandrashekhar Rao went on hunger strike demanding the creation of Telangana state.
D. K. Roshaiah resigned as the Chief Minister of Andhra Pradesh.

కింది సంఘటనలను అవి జరిగిన కాలాన్ని బట్టి వరుస క్రమంలో అమర్చండి :

A. హెలికాప్టర్ ప్రమాదంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మరణం.
B. శ్రీకృష్ణ కమిటీ తన రిపోర్ట్‌ను ప్రభుత్వానికి అందజేసింది.
C. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు కె. చంద్రశేఖర్ రావు నిరాహార దీక్షను చేపట్టాడు.
D. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి కె. రోశయ్య రాజీనామా.

Choose the correct order/answer :

సరియైన క్రమంను/ జవాబును ఎంపిక చేయండి :

(1) A, C, D, B (2) C, A, B, D
(3) A, B, C, D (4) A, C, B, D

50. Examine the following statements about the 'Kaloji Narayan Rao Award' :

A. It was established by the Telangana government.
B. The award carries a cash prize of ₹ 10,01,116 and a citation.
C. The Kaloji Narayan Rao Award for 2017 was conferred to R. Seetharam.
D. The award for the year 2016 was presented to Ammangi Venugopal.

'కాళోజీ నారాయణ రావు అవార్డు' కు సంబంధించి కింది వివరణలను పరిశీలించండి :

A. ఈ అవార్డును తెలంగాణ ప్రభుత్వం నెలకొల్పింది.
B. ఈ అవార్డు కింది పురస్కారం (సైటేసన్)తో పాటు రూ. 10,01,116 నగదును అందజేస్తారు.
C. 2017 సంవత్సరానికి కాళోజీ నారాయణ రావు అవార్డును ఆర్. సీతారాంకు ప్రదానం చేశారు.
D. 2016 సంవత్సరానికి గాను అమ్మంజీ వేణుగోపాల్‌కు ప్రదానం చేశారు.

Choose the correct answer :

సరియైన జవాబును ఎంపిక చేయండి :

(1) A, B & C only (2) B & D only
(3) A & C only (4) A, B, C & D

51. Examine the following statements :

A. The cinema censorship in Hyderabad was originated in the year 1924.
B. Chatrapathi Shivaji visited Hyderabad in 1687.
C. The duo Akkanna-Madanna were killed by the army of Aurangazeb on March 25, 1676.

కింది వివరణలను పరిశీలించండి :

A. హైదరాబాద్ రాష్ట్రంలో సినిమా సెన్సార్ 1924లో ప్రారంభమైంది.
B. ఛత్రపతి శివాజీ హైదరాబాద్‌ను 1687లో దర్శించాడు.
C. ఔరంగజేబు సైన్యం అక్కన్న-మాదన్న జంటను మార్చి 25, 1676న హత్య చేసింది.

Choose the correct answer :

సరియైన జవాబును ఎంపిక చేయండి :

(1) A only (2) C only
(3) A & B only (4) B & C only

52. Examine the following pairs :

| | | |
|---|---|---|
| A. Adilabad Dokra metal craft | – | G.I. tag in 2017-18 |
| B. Limbadri Gutta, Nizamabad district | – | Laxmi Narasimha Swamy temple |
| C. Pochampally Ikkat Sarees | – | G.I. tag in 2004-05 |
| D. Warangal Durries | – | Sheet metal art |

కింది జతలను పరిశీలించండి :

| | | |
|---|---|---|
| A. అదిలాబాద్ డోక్రా మెటల్ క్రాఫ్ట్ | - | 2017-18లో జిఐ ట్యాగ్ |
| B. లింబాద్రి గుట్ట, నిజామాబాద్ జిల్లా | - | లక్ష్మి నరసింహ స్వామి గుడి |
| C. పోచంపల్లి ఇక్కత్ చీరలు | - | 2004-05లో జిఐ ట్యాగ్ |
| D. వరంగల్ దుర్రీలు | - | షీట్ మెటల్ ఆర్ట్ |

Choose the correct pairs/answer :
సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :
(1) A & C only (2) B & D only
(3) B, C & D only (4) A, B & C only

53. Match the following :

| Waterfalls | District |
|---|---|
| A. Bogatha Waterfalls | 1. Nagarkurnool |
| B. Gayatri Waterfalls | 2. Jayashankar Bhupalpally |
| C. Mallela Theertham Waterfalls | 3. Bhadradri Kothagudem |
| D. Manuguru Waterfalls | 4. Adilabad |
| | 5. Khammam |

కింది వాటిని జతపరచండి :

| జలపాతం | జిల్లా |
|---|---|
| A. బొగథ జలపాతం | 1. నాగర్ కర్నూల్ |
| B. గాయత్రి జలపాతం | 2. జయశంకర్ భూపాలపల్లి |
| C. మల్లెల తీర్థం జలపాతం | 3. భద్రాద్రి కొత్తగూడెం |
| D. మనుగూరు జలపాతం | 4. అదిలాబాదు |
| | 5. ఖమ్మం |

Choose the correct pairs/answer :
సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :
(1) A-2, B-1, C-4, D-5 (2) A-2, B-4, C-1, D-3
(3) A-5, B-4, C-2, D-1 (4) A-4, B-3, C-1, D-2

54. Which of the historians who described Hyderabad as a paradise on the earth ?
(1) Saddiq Naqvi (2) Naqueem Sykhan
(3) Sherwani (4) Amir Khusroo
కింది వారిలో హైదరాబాద్ నగరాన్ని 'భూమిపై స్వర్గం' అన్న చరిత్రకారుడెవరు ?
(1) సాదిఖ్ నఖ్వీ (2) నఖ్వీమ్ సైఖాన్
(3) షేర్వాణి (4) అమీర్ ఖుస్రో

55. During the period of which of the following Satavahana kings, Sanskrit replaced Prakrut as royal language ?
(1) Gautami Putra Satakarni
(2) Yagnasri Satakarni
(3) Kuntala Satakarni
(4) Satakarni - II
కింది ఏ శాతవాహన రాజు కాలంలో రాజభాష ప్రాకృతం పోయి సంస్కృతం వచ్చింది ?
(1) గౌతమీపుత్ర శాతకర్ణి
(2) యజ్ఞశ్రీ శాతకర్ణి
(3) కుంతల శాతకర్ణి
(4) 2వ శాతకర్ణి

56. Which of the following refers to principles, values and beliefs that indicate the right and wrong behaviour ?
(1) Ethics
(2) Ethical dilemma
(3) Innovation
(4) Open communication
సూత్రాలు, నియమాలు, విలువలు మరియు నమ్మకాలు సరియైన ప్రవర్తనను లేదా తప్పు ప్రవర్తనను సూచించే దానిని ఏమంటారు ?
(1) నీతి శాస్త్రం
(2) నైతిక అనిశ్చితి
(3) నవకల్పన
(4) బహిరంగ కమ్యూనికేషన్

57. In the initial years, Kolanupaka was famous for which religious centre ?
(1) Shaiva (2) Jaina
(3) Vaishnava (4) Buddha
తొలినాళ్లలో కొలనుపాక ఏ మత కేంద్రంగా ప్రసిద్ధి చెందింది ?
(1) శైవ (2) జైన
(3) వైష్ణవ (4) బౌద్ధ

58. Match the following :

| World Day | Date & Month |
|---|---|
| A. World Earth Day | 1. 18th June |
| B. World Health Day | 2. 17th June |
| C. World Sustainable Gastronomy Day | 3. 22nd April |
| D. World Day to Combat Desertification and Drought | 4. 7th April |
| | 5. 5th June |

కింది వాటిని జతపరచండి :

| ప్రపంచ దినోత్సవం | తేదీ మరియు నెల |
|---|---|
| A. ప్రపంచ భూమి/ఎర్త్ దినం | 1. 18 జూన్ |
| B. ప్రపంచ ఆరోగ్య దినం | 2. 17 జూన్ |
| C. ప్రపంచ సుస్థిర (నిరంతర)మైన గ్యాస్ట్రోనమీ దినం | 3. 22 ఏప్రిల్ |
| D. ఎడారీకరణను, కరువును ఎదుర్కొనేందుకు ప్రపంచ దినం | 4. 7 ఏప్రిల్ |
| | 5. 5 జూన్ |

Choose the correct pairs/answer :

సరియైన జతలను/జవాబును ఎంపిక చేయండి :

(1) A-3, B-1, C-5, D-4 (2) A-5, B-1, C-4, D-2

(3) A-4, B-5, C-1, D-3 (4) A-3, B-4, C-1, D-2

59. Examine the following statements :

A. The Annual 'Women Economic Forum (WEF) 2018 Awards' were held in March 2018.

B. During the event, the 'Excellent Women of Excellence' award was presented to Indra Nooyi.

Choose the correct answer :

(1) Both A and B are correct.

(2) Both A and B are incorrect.

(3) Only A is correct.

